# U-7-A

# సంగ్రహణాత్మక మదింపు - 1 - 2018 - 2019

## ప్రథమ భాష - తెలుగు

## పార్టు - ఎ & బి

తరగతి : 7 (గరిష్ఠ మార్కులు : 80) సమయం : 2.45 ని॥లు

విద్యార్థులకు సూచనలు :

1. ప్రశ్నపత్రంలో (పార్ట్ ఎ , బి) రెండు విభాగాలుంటాయి.
2. పరీక్ష ప్రారంభంలోనే పార్ట్ – ఎ తో పాటు పార్ట్ – బి పేపరు కూడా ఇవ్వబడుతుంది.
3. ప్రశ్నపత్రము (పార్ట్ ఎ & బి) చదువుకోవడానికి 15ని.లు జవాబులు రాయడానికి 2.30ని సమయం ఉంటుంది.
4. పార్ట్–ఎ లోని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి. పార్ట్–బి లో ప్రశ్నలకు సమాధానాలు ప్రశ్న పత్రంలోనే రాయాలి.
5. పార్టు – ఎ లో రెండు సెక్షన్లు ఉంటాయి.
6. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.
7. సమాధానాలు స్పష్టంగా రాయాలి.

మార్కులు : 60 పార్ట్ - ఎ సమయం : 2.00 గం॥

## I. అవగాహన - ప్రతిస్పందన : (24 మార్కులు)

అ) ఈ కింది పద్యాలలో ఒకదానిని పాదభంగం లేకుండా పూరించి భావం రాయండి. 1 × 8 = 8

1. పుత్రుడిగలవాని ........................................... వినురవేమ !

(లేదా)

సత్య సూక్తి ఘటించు ........................................... సకలార్థ సాధకంబు !

ఆ) ఈ కింది పరిచిత గద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 4 × 1 = 4

ఈ ధర్మభూమి అయిన కురుక్షేత్రంలో చాలా కాలం క్రితం సక్తుప్రస్థుడనే పేరుగల గృహ యజమాని ఉండేవాడు. ఆయనకు ఒకే కుమారుడుండేవాడు. ఆ అబ్బాయికి కూడా వివాహమయింది. వాళ్ళు నలుగురూ సర్వభూత కోటిని దయతో చూస్తూ, కామక్రోధాలను జయించి తపస్సు చేసుకుంటున్నారు. కొడుకూ, కోడలూ ఆ వృద్ధ దంపతులను సేవిస్తూ ఉండేవారు. ఎవ్వరికీ హానిచేయకుండా ఏ పూటకు ఆపూట దొరికిన దాన్ని తిని తృప్తిగా జీవితం గడుపుతున్నారు.

ప్రశ్నలు :

2. పై పేరాలో వాళ్ళ నలుగురూ అంటే ఎవరు?

Turn Over

3. గృహ యజమాని పేరేమిటి?
4. ముసలి వారు అనే అర్థం వచ్చే పదం ఏది?
5. పై పేరాకు శీర్షిక పెట్టండి.

**ఇ) ఈ కింది అపరిచిత గద్యాన్ని చదివి ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** 4 × 1 = 4

జమ్మూ నగరం కొండలమీద ఉంది. నగరానికి ఒక ప్రక్కగా కొండవాలు. చీనాబ్ నదికి ఉపనది అయిన 'తవి' ఈ లోయలో ప్రవహిస్తూ ఉంటుంది. అగమ్యంగా కనిపించే ఈ ఎర్రని కొండల వరుసలు దాటితే సుశ్యామలమైన ముగ్ధ ప్రకృతిచేత విభూషితమైన కాశ్మీరం కనిపిస్తుంది.

ప్రశ్నలు :

6. జమ్మూ నగరం ఎక్కడ ఉంది?
7. కొండలు వరుసలు దాటితే ఏమి కనిపిస్తుంది?
8. చినాబ్‌కి ఉపనది ఏది?
9. పై పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

**ఈ) ఈ కింది పరిచిత పద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** 4 × 1 = 4

సున్నితంబైన నీ సుత్తె నుండి
బయలు పడెనెన్ని యెన్ని దేవస్థలములు
సార్థకము గాని యెన్ని పాషాణములకు
గలిగెనీనాడు పసుపుగుంకాల పూజ!

10. సుత్తెనుండి బయలు పడినవి ఏవి?
11. పాషాణము అనగా నేమి ?
12. పసుపు కుంకాల పూజ వేటికి జరుగుచున్నాయి?
13. ఈ పద్యం ఎవరిని ఉద్దేశించి చెప్పబడినది?

**ఉ) ఈ కింది అపరిచిత పద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** 4 × 1 = 4

మేడిపండు చూడ మేలిమై యుండును
పొట్టవిప్పి చూడ పురుగులుండు
పిఱికివాని మదిని బింకమీలాగురా
విశ్వదాభిరామ వినురవేమ!

[ Contd... 3rd

ప్రశ్నలు :

14. మేడి పండు పైకి ఎలా ఉంటుంది?
15. పైకి ధైర్యంగా లోపల భయంగా ఉండడాన్ని సూచించే పద్యపాదం ఏది?
16. మేడి పండును ఎవరితో పోల్చారు?
17. ఈ పద్యానికి మకుటం ఏది?

**II. వ్యక్తీకరణ - సృజనాత్మకత : (36 మార్కులు)**

**అ) ఈ కింది లఘు ప్రశ్నలకు జవాబులు రాయండి.** **2 × 2 = 4**

18. కవితలు అల్లే కవికి, శిలను చెక్కే శిల్పికి పోలికలను తెల్పండి?
19. 'భరతఖండం - భాగ్యసీమని' - ఎలుగెత్తి పాడిన రాయప్రోలు సుబ్బారావును గూర్చి రాయండి.

**ఆ) ఈ కింది వ్యాసరూప ప్రశ్నలకు జవాబులు రాయండి.** **4 × 8 = 32**

20. నిద్రించురాలను సుందర శిల్పాలుగా మలచెడి శిల్పి గొప్పతనాన్ని వర్ణించండి.

**(లేదా)**

శ్రీలు పొంగిన జీవగడ్డ, పాలు పారిన భాగ్యసీమ అయిన మన భరత భూమి గొప్పతనమును గూర్చి మీ సొంత మాటలలో రాయండి.

21. సక్తు ప్రస్తుని కథ ద్వారా మనం ఏమి గ్రహించాలి?

**(లేదా)**

అబద్ధాలు ఆడడానికి అలవాటు పడిన శ్రీను లాంటివాళ్ళకు సీతయ్య చెప్పిన విషయాలు ఏవి?

22. "తల తాకట్టు పెట్టి అయినా నిన్ను బడిలోకి పంపిస్తాను" అనే విధంగా తన తండ్రిని మార్చిన కృష్ణని గూర్చి రాయండి.

**(లేదా)**

నాటకం వేసి సంపాదించిన డబ్బును వృద్ధాశ్రమానికి ఇవ్వడం ద్వారా పిల్లలు ఏమి ఆనందం పొందారు?

23. తెలుగు భాషా గొప్పతనం గురించి, దానిని కాపాడడాన్ని గురించి మిత్రునికి లేఖ రాయండి.

**(లేదా)**

'అతిథి దేవోభవ' అనే శీర్షికతో చిన్న కథను రాయండి.

Regd.No. [ ]　　**U-7-B**　　Marks: [ ]

# సంగ్రహణాత్మక మదింపు - 1 (2018 - 2019)

## ప్రథమ భాష - తెలుగు

## పార్టు - బి

తరగతి : 7　　(గరిష్ఠ మార్కులు : 20)　　సమయం : 30 ని॥లు

| విద్యా ప్రమాణాలు | అవగాహన - ప్రతిస్పందన | వ్యక్తీకరణ - సృజనాత్మకత | భాషాంశాలు | మొత్తం | గ్రేడు |
|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | 1 - 17 | 18 - 23 | 24 - 43 | | |
| కేటాయించిన మార్కులు | 24 | 36 | 20 | 80 | |
| పొందిన మార్కులు | | | | | |

విద్యార్థి పేరు : ..................................................... క్రమ సంఖ్య : ......................

విద్యార్థులకు సూచనలు :

1. ఇవ్వబడిన ప్రశ్నలకు తగిన సమాధానములు బ్రాకెట్లలో గుర్తించండి.
2. (పార్ట్-బి) కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్నపత్రం నందే రాసి (పార్ట్-ఎ) సమాధాన పత్రమునకు జతచేసి ఇవ్వవలెను.

**III. భాషాంశాలు : (20 మార్కులు)**

గీత గీసిన పదాలకు సరైన సమాధానాలు బ్రాకెట్లలో గుర్తించండి.　　20 × 1 = 20

24. ప్రతి మనిషికి ఏదో ఒక అంశంలో ప్రజ్ఞ ఉంటుంది (అర్థాన్ని గుర్తించండి)　　[　　]

ఎ) కవిత　　బి) ప్రతిభ　　సి) అందం　　డి) బంధం

25. పిల్లలు అల్లరి చేసినప్పుడు బుజ్జగించడం తరచూ జరుగుతూ ఉంటుంది. (అర్థాన్ని గుర్తించండి)　　[　　]

ఎ) లాలించడం　　బి) ఏడిపించడం
సి) కవ్వించడం　　డి) నవ్వించడం

26. శ్రీనిధి చూడచక్కని బంగారు బొమ్మ (పర్యాయపదాలు గుర్తించండి)　　[　　]

ఎ) పసుపు - కుంకుమ　　బి) అన్నము - సున్నము
సి) గాలి - పవనము　　డి) పసిడి - కనకం

[ Turn Over

27. కష్టానికి తగిన <u>ఫలము</u> లభించును. చెట్లు పుష్పించును, <u>ఫలము</u>లను ఇచ్చును. [ ]
(నానార్థాలు గుర్తించండి)

ఎ) ఫలితం - పండు  బి) విత్తనం - చెట్టు
సి) పువ్వు - కొమ్మ  డి) ఆవు - దూడ

28. దేవాలయానికి వెళ్ళితే <u>పున్నెం</u> వస్తుందని భక్తుల నమ్మకం
(ప్రకృతిని గుర్తించండి) [ ]

ఎ) పాపం  బి) బస్సు  సి) పుణ్యం  డి) వాన

29. అందరూ <u>సుఖంగా</u> ఉండాలని కోరుకోవాలి. (వికృతిని గుర్తించండి) [ ]

ఎ) సొగసుగా  బి) సుకంగా  సి) పెద్దగా  డి) బొద్దుగా

30. విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉండుట <u>వలన</u> మంచి ఫలితాలు వస్తాయి.
(విభక్తిని గుర్తించండి) [ ]

ఎ) పంచమీవిభక్తి  బి) షష్ఠీవిభక్తి
సి) సప్తమీవిభక్తి  డి) ద్వితీయావిభక్తి

31. భారతదేశ <u>స్వాతంత్ర్యోద్యమం</u>లో ఎందరో తమ ప్రాణాలను అర్పించారు.
(సంధి విడదీయండి) [ ]

ఎ) స్వా + తంత్ర + ఉద్యమం  బి) స్వాతం + ఉద్యమం
సి) స్వాతంత్ర్య + ఉద్యమం  డి) స్వతంత్ర + ఉద్యమం

32. రైతులు <u>రేయింబగళ్ళు</u> కష్టపడతారు (విగ్రహవాక్యాన్ని గుర్తించండి) [ ]

ఎ) రేయీ, పగలు  బి) పగలు, రాత్రి
సి) పగలు మొత్తం, పగలు  డి) రేయి మొత్తం

33. రవి పాఠశాలకు <u>వెళ్ళుతున్నాడు</u>. (ఏ భాషాభాగమో గుర్తించండి) [ ]

ఎ) నామవాచకం  బి) సర్వనామం
సి) క్రియ  డి) విశేషణం

34. <u>సూర్యచంద్రులు</u> తమ కర్తవ్యాన్ని చక్కగా నిర్వహిస్తారు
(సమాసమును గుర్తించండి) [ ]

ఎ) ద్విగు సమాసం  బి) ద్వంద్వ సమాసం
సి) షష్ఠీ తత్పురుషసమాసం  డి) విశేషణ పూర్వపద కర్మధారయసమాసం

35. భరత్ పాఠము <u>చదివెను</u>. (ఇది ఏ కాలము గుర్తించండి) [ ]

ఎ) వర్తమానకాలం బి) భూతకాలం
సి) భవిష్యత్‌కాలం డి) తద్ధర్మకాలం

36. పూర్వ కవులలో <u>రవీంద్రుడు</u> గొప్పవాడు (సంధిని గుర్తించండి) [ ]

ఎ) గుణసంధి బి) వృద్ధిసంధి
సి) యణాదేశసంధి డి) సవర్ణదీర్ఘసంధి

37. పుస్తకాలు చదవడం వల్ల <u>విజ్ఞానం</u> వస్తుంది. (వ్యతిరేకపదం గుర్తించండి) [ ]

ఎ) వివేకం బి) అజ్ఞానం సి) సంతోషం డి) వినయం

38. కోకిల పాట <u>పాడింది</u> (ఏ క్రియో గుర్తించండి) [ ]

ఎ) అసమాపక బి) సమాపక
సి) ఉభయమాపక డి) సమ అసమాపక

39. గోపి నిజాయితీపరుడు, తెలివైనవాడు (ఇది ఏ రకమైనవాక్యం) [ ]

ఎ) సామాన్యవాక్యం బి) సంశ్లిష్టవాక్యం
సి) సంయుక్తవాక్యం డి) అసామాన్యవాక్యం

40. కింది వానిలో జంట పదాలను గుర్తించండి. [ ]

ఎ) అన్నం – నీరు బి) ఆడుట – తినుట
సి) ధర్మం – మోక్షము డి) కలిమి – లేమి

41. రవి తన తల్లి కోసం కళ్ళుకాయలు కాచేలా ఎదురుచూశాడు.
(జాతీయాన్ని గుర్తించండి) [ ]

ఎ) రవి తల్లి బి) కళ్ళుకాయలుకాచేలా
సి) తల్లికోసం డి) ఎదురు చూశాడు

ఈ క్రింది పదాలతో సొంతవాక్యాలు వ్రాయండి.

42. కాలక్షేపం :

______________________________

43. నెమరు వేయడం :

______________________________